# రజ్యమ్మ

-డా॥ తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం

**బ**డి పిల్లలకు ఆటవిడుపు గంట కొట్టారు. పెరోల్ మీద బయటపడిన ఖైదీలలా పిల్లలంతా అరుచు కుంటూ తరగతి గదులలో నుంచి స్వేచ్ఛా ప్రపంచం లోకి తోసుకుంటూ ముందుకు దూకారు.

మధ్యతరగతి కుటుంబాలు నివసించడానికి ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఒక ఇంట్లో మూడు వందల మంది విద్యార్థులకు విద్యాబోధన జరుపుతున్న స్కూలు అది. ప్రైవేటు యాజమాన్యంలో నడుస్తోంది. నాలుగు వరసలుగా నలువైపుల కట్టిన ఇళ్ళ నడుమ కాస్త స్థలం ఖాళీగా వదిలింది ప్రభుత్వం. కారణం ఆ స్థలం పైన హైటెన్షన్ విద్యుత్ తీగెలు పోతున్నాయని. కొన్నాళ్లకు కార్పొరేషన్ నిధులు ఖర్చులు చూపడానికి దాన్ని బి.క్యాంపు హౌసింగ్ బోర్డు పార్కు అంటూ నామకరణం చేసి ఆ స్థలం చుట్టూ ఇనుప వైర్ల కంచె వేసి, మురికి కాలువ మీద పరచిన బండ మీదుగా పార్కులోకి పోవడానికి గేటు పెట్టారు. గేటు దాటగానే బోరు. బోరు చుట్టూ మురికినీరు, ముళ్ళ మొక్కలు.

పార్కులో సగభాగం పరిస్థితి ఇంత దయనీయంగా వుంటే మరో సగభాగం ఎడారిని తలపిస్తూ దుమ్ము రేగుతూ వుంటుంది. ఆ సగం ప్రైవేటు స్కూలు వారి పిల్లల ఆటస్థలం. యథేచ్ఛగా లోపలికి పిల్లలు వెళ్ళ డానికి వీలుగా కంచెను అక్కడక్కడ వంచేసి దారి చేసుకున్నారు. అదిగో ఆ ఆటస్థలంలోకే పోలోమంటూ పిల్లలు పరిగెత్తారు. ప్రొద్దున్న, మధ్యాహ్నం, సాయంత్రం మూడు జట్లుగా పిల్లలకి ఆటవిడుపు. ప్రభుత్వ పార్కు కదా అని రిటైరైన వృద్ధులు ఉదయం, సాయంత్రం నడక సాగించడానికి గానీ, తీరిక సమయంలో ఆడవాళ్ళు నలుగురు చేరి కబుర్లు చెప్పుకోవడానికి ఆశపడే అవకాశమే లేదు. వంద దాటిన పిల్లల పదఘట్టనకు లేచిన ధూళి భరించలేనిదే అయినా పిల్లల అరుపులు, ఆటలు చూసి 'పోనీలే' అనుకుంటారు మామూలు జనం.

అలా పరుగులిడుతూ పార్కులో ఆటలకు పడిన పిల్లలలో ఒక ఆరేళ్ళ బూరెబుగ్గల బుడతడు. వాడి పోలికలతోనే వున్న నాలుగేళ్ళ పాలబుగ్గల పాప జారే బండ దగ్గర నేలమీద కూర్చుని ఇసుకలో ఆడు తున్నారు. కిల కిల నవ్వుతున్నారు.

దూరంగా నిలబడి ఆ పిల్లలిద్దరి మీద నుంచి కళ్ళు మరల్చకుండా చూస్తోంది ఆమె. వాళ్ళ నవ్వుల లోని సంతోషం ఆమె ముఖంలో ప్రతిఫలిస్తోంది. కళ్ళలో మెరుపుగా తళుక్కుమంటోంది. పెదవుల మీద చిరునవ్వుగా పూస్తోంది.

మాసిపోయిన చీరె, రంగు వెలసిన రవిక, వారానికో పది రోజులకో తప్ప నూనె చుక్క ఎరుగని జుత్తు, బక్కపల్చగా శరీరం, నరాలు తేలిన చేతులు... ఇదీ ఆమె ఆకారం.

"రజ్యమ్మా... రజ్యమ్మా... ఏంది ఈడ నిలబడి పోయినావు? ఆడ మీ భాగ్యమ్మ నువ్వింకా పన్లోకి రాలేదని ఇంట్లోకి వీధిలోకి తిరుగుతోంది. చూసింది చాల్లే. ఆ దేవుడికి నీ మీద దయలేకపాయె. ఇంగ పా మరి. నే పోతన్నా..." అంటూ రజ్యమ్మను ఈ లోకంలోకి లాక్కొచ్చింది సాలమ్మ.

ఇంతలో ఆటవిడుపు అయిపోయినట్టు గంట వినబడింది. తుపాకి చప్పుడు విన్న పక్షుల్లా పిల్లలంతా స్కూల్లోకి పరుగు తీసారు.

"ఆటికే పోతుండాలే అక్కా... ఆయమ్మకు తొందరెక్కువ. ఎంచేపు చేస్తాను పని..." అంటూ కదిలింది రజ్యమ్మ.

"వచ్చావా తల్లీ.. రేపు చూస్తే పండుగ. ఇంకా బూజులు దులపాల. ఇల్లు కడగాల. ముగ్గులేయాల. ఎప్పటికవుతుంది?" భాగ్యమ్మ రుసరుసలకు

## పోలిక

**మా** మహానగరంలో
మట్టి రోడ్డు వయసు
పదేళ్ళు
తార్రోడ్డు వయసు
ఐదేళ్ళు
సిమెంటు రోడ్డు వయసు
వర్షమొచ్చేదాకా!

-వింజనంపాటి రాఘవరావు

## మన సంక్రాంతి సమయాన..

ఢ్బి (చిమ్మి) కళ్ళాపి చల్లిన వాకిళ్ళు
రంగు రంగుల రంగవల్లులు
అలంకరించిన ఆవుపేడ గొబ్బిళ్ళు
పల్లె ఇంటింటా పొంగేను పాల పొంగళ్ళు
పల్లెపల్లెపై కప్పిన తెల్లటి మంచుతెరలు
పల్లెసీమలకు ధాన్యలక్ష్మి యాతరలు
పూరి గుడిసెల ముంగిళ్ళలో వడ్లపాతరలు
తప్పెట్లు - తాళాలు గ్రామ దేవత జాతరలు
కొత్త బియ్యం, బెల్లం అరిసెలు
చక్కిలాలు - అప్పలాలు,/పప్పుకూర ధప్పలాలు
"నాటు కోడి కూరలు" - నేతి మినప గారెలు
నీరు పల్లమెరుగు, నిజము దేవుడెరుగు
పల్లె'గడ్డపెరుగు' రుచి అది తిన్న వాడెరుగు
పట్టణాన 'దేట్లు' మార్చి 'రేట్లు' మార్చి
అమ్ముతారు మురుగు పెరుగు
అధిక దిగుబడుల 'హరిత విప్లవం'
పాలపొంగుల 'శ్వేత విప్లవం'
మనకోసం 'క్రాంతి' - మనకో సంక్రాంతి
రైతు జీవితంతో ముడిపడిన పండుగే సంక్రాంతి
తెలుగు నాట జరిపే సంక్రాంతి సంబరాలు
మన తర'గని' సంప్రదాయాలు
పాడి పంటల పెరిగిన ఆదాయాలు
ఆనందంలో జన సముదాయాలు
మన కోడిపుంజు కూస్తే...
అది అందరికీ 'నవోదయం'
ఉదయాన మనం గోమాతను చూస్తే...
అది మనకు "శుభోదయం"
పట్టణాల్లో మంచి పాలు - పెరుగు
మాట దేవుడెరుగు... మంచినీళ్ళకూ
మనం చెల్లించాలి అధిక బరువు
ఇక్కడ అన్నింటికీ కరువు
సంక్రాంతి సమయాన...
మింట సూర్యుడుండేను మకరరాశి
ఇంటనుండేను మనకు పసిడి ధాన్యరాశి
ధన్య జీవి గదా ప్రతీ పల్లెవాసి
పట్టణ కాలుష్యాలకు...
కక్షలు కార్పణ్యాలకు ఆవల
తెలుగు నాట ప్రతి పల్లె ఓ మమతల 'కోవెల'
పట్టణాలందు ప్రతిదాని కో'వెల' (ధర)
అందుకే ఇక్కడ అందరూ విలవిల
కనీసం... ఈ సంక్రాంతి సమయాన
కట్టిపెట్టి కాసేపు... మన కంప్యూటర్లు
చేయాలి పట్టణ నగరవాసులందరూ 'పల్లె టూర్లు'
మన కోసం ఎదురు చూస్తున్నాయి మనల్ని కన్న
మన తెలుగు "పల్లె టూర్లు"

-బి. మునిప్రతాప్ సింగ్

జవాబివ్వకుండా నవ్వుకుంటూ లోపలికి పోయింది రజ్యమ్మ.

గంట లోపల పనంతా ముగించింది. ఇంటి ముందు నీళ్ళు జల్లి ముగ్గేసింది. గడపకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టింది. గుమ్మానికి మామిడాకు తోరణం కట్టింది. అచ్చంగా భాగ్యమ్మ వేసేట్టుగా ఇంట్లోపలికి చిన్నికృష్ణుని పాదాల గురుతులు నాపసుద్దతో వేసింది రజ్యమ్మ.

భాగ్యమ్మ ముఖంలోకి ప్రసన్నతతో కూడిన చిరునవ్వు వచ్చింది. "మొదలుపెడితే ఎక్స్‌ప్రెస్ బండిలా పోతావు. ఇక చాల్లే ఈ టీ తాగు ముందు" అంటూ చిన్న స్టీలు గ్లాసులో వేడి టీ తెచ్చి రజ్యమ్మ ముందుంచింది.

రజ్యమ్మ కుళాయి దగ్గర ముఖం కడుక్కుని వచ్చి టీ తాగుతూ కూర్చుంది.

"పాపను ఎక్కడ పెట్టొచ్చినావు? నీకున్న కష్టం చాలనట్టు దాన్ని తెచ్చి సాకుతున్నావు" అంది భాగ్యమ్మ ప్రేమగానే మందలిస్తూ.

"ఏ తల్లి కని పారేసిందో ఆ పిల్లను.. ఎంత కష్టమొచ్చి కుప్పతొట్టిలోకి ఏసిపోయిందో... చూస్తా చూస్తా ఎట్ల ఇడిచిపెట్టేదమ్మా? దేవుడే ఇచ్చిండనుకొని సాకుతున్నా... మా పక్కన కొట్టంలో ముసలవ్వ చూస్తుందిలే..." టీని వూదుకుంటూ తాగుతున్న రజ్యమ్మ అన్నది.

"నీకు అవసరమొస్తే పలికేవాళ్ళు లేరు. కట్టుకున్న వాడు కాకుండా పాయె. అమ్మా, నాయనా ఎప్పుడో పోయిరి. ఈ బరువు ఎన్నాళ్ళు మోస్తావు?" భాగ్యమ్మ నిట్టూర్చింది.

అమ్మ గుర్తుకొచ్చి రజ్యమ్మ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. 'తన పెండ్లయ్యేంత వరకు బాగనే వుండె. ఆపైన పట్టింది మాయరోగం. దగ్గు, జ్వరం వదల కండా పట్టినాయి. మనిషి పుల్లలెక్కయింది. ఆస్పత్రిలో చేర్పించి మల్ల ఆపక్క పోకండ వూరిడిసి పోయినాడు నాయన. తాను పోయి చూసేదానికి మొగుడు అడ్డం పడె. ఎట్లనో వారమయినాక సాటుమాటుగా పోయేతలికి అమ్మ సచ్చిపోయి మూన్నాళ్ళయిందని చెప్పిరి ఆస్పత్రిలో. ఊరిడిసి పోయిన నాయన తాగి బస్సు కింద పడి సచ్చినాడని తెలిసి ఏడ్చి ఏడ్చి గుండె ఎండిపాయె. ఎవురూ లేకుండా తాను మిగిలిపాయె.. రజ్యమ్మ కండ్లు తుడుచుకుంది.

"పోనీలే.. ఏడ్చి ఏం ప్రయోజనం? వాని దగ్గర

మాత్రం నువ్వు సుఖపడింది ఏముంది? ఎప్పుడూ తాగొచ్చి తన్నడమేగా... నీ కష్టం నువ్వు తిని బతుకుతున్నావు..." ఓదార్చింది భాగ్యమ్మ.

"మాయమ్మ గురుతొచ్చిందమ్మా... బిడ్డల్లేక నా బతుకిట్లాయె. మొగుడు, బిడ్డా వుండి కూడా మా అమ్మ దిక్కులేని చావు చచ్చె కదా..." టీ త్రాగడం పూర్తిచేసి గ్లాసు కడిగి ఒక పక్కన బోర్లించి "ఇక పొయ్యొస్తా నమ్మా... పాప ఏడుస్తాందేమో..." అంటూ బయల్దే రింది.

"పొద్దున్న తొందరగా రా... బోలెడు పని వుంది నాకు" అంది భాగ్యమ్మ.

"ఈ వయసులో ఎందుకమ్మా ఇంకా కష్టపడ తావు? రేపు పగలల్ల తిండి తినవు. ఉపోషం వుండే పని మాత్రం చేస్తనే వుంటవు..." అభిమానంగా అంది రజ్యమ్మ.

"కృష్ణాష్టమికి పూజ చేసుకోడం ఎలా మానేస్తానే? ఓపికున్నంత వరకు జరగనీ.. నువ్వు మాత్రం వచ్చే నెల మొదలెట్టవూ వుపోషాలు?" అంది భాగ్యమ్మ.

నవ్వుకుంటూ బయట పడింది రజ్యమ్మ.

అప్పుడే స్కూలు విడిచిపెట్టారని సూచిస్తూ గుంపులు గుంపులుగా పిల్లలు ఇళ్ళకు పోతున్నారు.

కూతుర్ని చంకనేసుకుని, కొడుకుని చేయి పట్టుకుని నడిచిపోతున్న భాను రజ్యమ్మ కంటబడింది. నడక వేగం తగ్గించి ఆ పిల్లలిద్దర్నీ రెప్పవేయకుండా చూసుకుంటూ వాళ్ళ వెంబడి కొంత దూరం నడిచింది.

వాళ్ళు ముగ్గురూ ఎడమ పక్క సందులోకి తిరగగానే తను కుడిపక్క తిరిగి కొట్టం దారి పట్టింది. "ఈ బిడ్డలు నా కడుపున పుట్టివుంటే నా బతుకిట్ల కాకపోతుండె..." అనుకుంటూ కళ్ళు తుడుచుకుంటూ నడిచింది.

కృష్ణాష్టమి మరునాడు పొద్దున్న పని ముగించుకుని పోతున్న రజ్యమ్మను ఆపింది భాగ్యమ్మ.

"మీ 'సారు' అప్లికేషను ఫారం తెచ్చినారు. వేలిముద్ర వేసిపో... రేపే ఆఖరు రోజు.. మొన్న తీసిన నీ ఫోటో కూడ వచ్చింది..." అంటూ.

"దేనికమ్మా ఇది?" అనడిగింది రజ్యమ్మ.

"చెప్పాను కదే గవర్నమెంటు ముసలివాళ్ళకు, వితంతువులకు పెన్షను ఇస్తోంది. నీ పేరు మీద అప్లికేషను పెట్టమని సారుని ఎట్లో ఒప్పించినాను. నెలకు రెండు మూడు వందలు వస్తుంటే నీకూ ధైర్యంగా వుంటుంది" అంది భాగ్యమ్మ.

## సెల్‌ఫోన్

దు అనుక్షణం నీడలా
వెన్నంటే ఉంటున్నది సెల్లు!
అందుకే...
అది వెంట లేనిది కదలడంలేదు
గడియారంలోని 'సెకను' ముల్లు!
అదొక హస్తభూషణం
సదా దానితోనే సహజీవనం.. సంభాషణం!
గుండె జల్లుమనేలా
బిల్లుతో జేబుకు బిల్లు పడినా...
సొల్లు కబుర్లకు లేదసలే అంతం!
అవసరమున్నా లేకున్నా...
పంతం నెగ్గించుకొనైనా
చేసుకుంటున్నారందరు దాన్ని సొంతం!
ఉత్తర ప్రత్యుత్తరాలకు
పాతరేసిన సెల్లు...
సంబంధాలను కలుపగలదు...
అవసరమైతే...
పీటలపై పెళ్ళినీ ఆపగలదు!
పచ్చని కాపురంలో
చిచ్చు పెట్టనూ కలదు!
అది ప్రకృతి పాలిట శాపం
ప్రేమికులకు మాత్రం వరం!
మంచీ, చెడూ తారతమ్యం లేక...
కబుర్లను / మోసుకొచ్చే సెల్లు
నేడు అందరి మనసులను దోచే
ఓ హరివిల్లు!!

## అమ్మ

క్షరాల్లోనే / అమ్మదేవత!
నిజమే
ఆమె జన్మదాత / జీవిత నిర్ణేత!
నవనీత హృదయ / పెల్లుబుకిన దయ!
మరి...
సంతానం కలహిస్తే...
సంతాపం ఆమె సొత్తు
ఇంత గొప్ప అమ్మ జన్మ
అప్పుడే చిత్తు చిత్తు!!

-దాస్యం సేనాధిపతి

బిడ్డల నిద్దర్నీ దగ్గరగా పొదుపుకొని ఇంటికి పిల్చుక పోతున్న భానమ్మ గుర్తుకొచ్చింది రజ్యమ్మకు. 'మెడలో నల్లపూసలు, చేతుల నిండ గాజులు, ముఖం నిండ సంతోషంతో నడిచిపోతున్న ఆ బిడ్డల తల్లి కంట్లో మెదిలింది. అబ్బా నోట్లో నుండి వూడి పడ్డట్టున్న బిడ్డల ముఖం తలుచుకుంటే గుండెలో మమకారం వూరింది.

భాగ్యమ్మ అప్లికేషనులో నింపిన వివరాలు చూస్తోంది.

"నీ ఫోటో చూసావా? బాగా వచ్చింది. నీ పూర్తిపేరు రజియా బేగం, నాయన పేరు మహమ్మదు, అమ్మ జుబేదా..." భాగ్యమ్మ పైకి చదువుతోంది.

"ఆ పెన్షను లేకుండా మానెలే అమ్మా... ఆడు బతికుండగా నేను వితంతువునని ఎట్లచెప్త?" రజ్యమ్మ అడ్డం పడింది.

"వాడు వున్నా నీకు లేనట్టే గదవే. నీకేమన్నా పిచ్చా వెఱ్ఱా? తలాక్ ఇచ్చినాక వాడితో నీకు తెగిపోయినట్టే.. ఏదో ఒంటరిదానివి. కాలు నొచ్చినా, చెయ్యి నొచ్చినా చేసే దిక్కులేదు. ఎట్లైనా ఈ సహాయం చేయండని మీ 'సారు'ని బ్రతిమాలి ఒప్పించాను. నువ్వేంది అడ్డం తిరుగుతున్నావ్?" కాస్త కోపంగా అడిగింది భాగ్యమ్మ.

"ఆడు నాకు తలాక్ ఇచ్చినంక ఇంకొక షాదీ చేసుకున్నడు గదమ్మ! ఆ యమ్మకు ఇద్దరు బిడ్డలైనారు... ఎక్కడున్న వాళ్ళు బాగుండాల అమ్మా... అంతగైతే ఇంకో ఇంట్లో పనిచేస్తే ఆ మూడొందలు రాకపోవు... అంతేగానీ పెళ్ళాం బిడ్డలతో లచ్చనంగ వున్నోడిని సచ్చిపోయినాడని చెప్పి పెన్షను తీసుకునే దానికి నా మనసొప్పదమ్మా. అల్లా నన్ను క్షమించడు" అంటూ క్రింద కూలబడి చేతుల్లో ముఖం దాచుకుని ఏడవసాగింది రజ్యమ్మగా అందరూ పిలిచే రజియా.

భాగ్యమ్మకు నోట మాట పెగల్లేదు. ఎన్ని మోసాలు చేసైనా డబ్బు సంపాదించాలని వెంపర్లాడే మనుషులున్న ఈ కాలంలో తన కడుపున పుట్టకపోయినా తనకు విడాకులిచ్చిన మొగుడి రెండో పెళ్ళాం, పిల్లలు పచ్చగా వుండాలని ఆ మనిషికి కీడు తలచే మాట కూడా తలపకూడదని తాపత్రయ పడుతున్న రజియాను చూస్తుంటే ఆవిడ మనసు సంతోషంతో నిండిపోయింది.

"నీవంటి మంచి మనసున్న మనిషికి అల్లా దీవెనలు ఎప్పుడూ వుంటాయి రజ్యమ్మా. ఏదో నీకు వుపకారం చేయాలన్న తాపత్రయంలో నేనూ పొరబాటు చేయబోయాను" అంటూ అప్లికేషను ఫారం చింపేసింది భాగ్యమ్మ.

"దేవుడు నాకు బిడ్డల్నియ్యలేదు. పిల్లలు కాలేదనే నన్ను వదిలేసినాడు. ఆడు, ఆ బిడ్డలు, భానమ్మ సుఖంగ వుంటే చాల్లేమ్మా... నా ఒక్క కడుపుకి ఎంత కావాల? మీ ఇండ్లలో పనిచేసుకుంటే నా జీవితం గడచి పోతుంది... పాప ఏడుస్తా వుంటది. పొయ్యొస్తానమ్మా" అంటూ బయల్దేరింది రజ్యమ్మ.

మాసిన చీర, రంగు వెలసిన రవిక, తైల సంస్కారం లేని జుత్తు, పోషణ లేక ఎండిన శరీరం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా చకచక నడచిపోతున్న రజ్యమ్మను చూస్తూ "నీకు తలాక్ చెప్పిన మొగుడు, నీ సవతి, దాని బిడ్డలు బాగుండాలని అనుకునే నీలాటి వాళ్ళుండబట్టే వానలు పడుతున్నాయి రజ్యమ్మా" అనుకుంటూ నిట్టూర్చింది భాగ్యమ్మ. ■

## ఓ ఉగ్రవాదీ..!

నవ జీవనానికే ఉచ్చుబిగించే
ఓ వింత వినాశకారీ... ఓ ఉగ్రవాదీ..!
ఏమి నీ నైజం..? / ఏమి నీ పైశాచికం..?
మొన్న నీ విధ్వంస దాడితో
ముంబాయి విలవిలలాడి
దారుణ మారణ హోమంతో
యావద్భారత జాతి గుండె చెరువై భోరుమనగా
చీమకుట్టినట్లైనా లేదే నీకు...
ఏమి అహంభావం..?
అరాచక సృష్టించేవాడు
ప్రశాంతతను అందివ్వలేడు
అశాంతిని చూపించేవాడు
అందరిలో జీవించలేడు/ఊపిరి పోయలేనివాడికి
ప్రాణం తీసే హక్కెక్కడిదీ..?
మనో వికాశం కావాలి మానవ మనుగడకి మూలం
మానవ జగతి దాపురించిన ఓ వికృత ఉన్మాదీ..
మా జీవన గతికి అనుక్షణం అడ్డగించే ఓ
ఉగ్రవాదీ.. / నీ మంతనాలు చాలించు
నీ వికృత వినాశకర వ్యూహాలను తొలగించు
మనిషివై మానవతతో మాతో కలిసి జీవించు
లేకుంటే నీ అకృత్యాలకు అడ్డుకట్ట తప్పదు

**-తాతోలు దుర్గాచారి**